క్లుప్తంగా

ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి అభినందన


పూజితను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థి గుగులోతు పూజిత ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో నిర్మల్ జిల్లా బాసరలోని ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. పదవ తరగతిలో పూజిత 574 మార్కులు సాధించింది. బుధవారం పాఠశాలలో విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు ఉన్నారు.

కళాశాల గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ


పుస్తకాలు అందజేస్తున్న దాతలు

నేరేడుచర్ల : నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథాలయానికి బుధవారం దివంగత మాజీ ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం రూ.10 వేల విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలను క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, న్యాయవాది సుంకర క్రాంతికుమార్ ఆధ్వర్యంలో బహూకరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, మత్స్య సహకార సంఘం జిల్లా కోఆర్డినేటర్ పేరబోయిన వీరయ్య, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు నందిగామ రత్నకుమార్, జింకల భాస్కర్, జంపాల శ్రవణ్, నాగరాజు, అధ్యాపకులు సైదులు, ప్రణతి, జానకిరాములు, విద్యార్థులు ఉన్నారు.

మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా నాగరాజు



చిలుకూరు : మాదిగ ఉద్యోగుల సంఘం చిలుకూరు మండల అధ్యక్షుడిగా చిలుకూరు గ్రామానికి చెందిన మల్లెపంగు నాగరాజు ఎన్నికయ్యారు. రెండు రోజుల క్రితం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన మాదిగ ఉద్యోగుల సంఘం చిలుకూరు మండల సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

సామాజిక అంశాలపై అవగాహన ఉండాలి

మోతె : యువతకు సామాజిక అంశాలపై అవగాహన ఉండాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మోతె మండల పరిధిలోని హుస్సేన్‌బాద్ గ్రామంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చట్టాల అమలు, జైలు శిక్షలు, రోడ్డు ప్రమాదాలు, వ్యక్తుల ప్రవర్తన వంటి అంశాలపై వివరించారు. ప్రజలందరు కలిసిమెలిసి ఉండి దేశ రక్షణకు కంకణబద్ధులు కావాలన్నారు. కార్యక్రమంలో మోతె ఎస్సై యాదవేందర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తా

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని రత్నవరం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ గొల్లపూడి హనోక్ తెలిపారు. బుధవారం మండలంలోని రత్నవరంలో గల ప్రాథమిక పాఠశాలలో గ్రామ పెద్దలు, విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇదే పాఠశాలలో తన తండ్రి దివంగత దేవదానం 1955 నుంచి 1987 వరకు ప్రధానోపాధ్యాయుడిగా పని చేశారని తెలిపారు. అనంతరం తన తండ్రి జ్ఞాపకార్థంఉపాధ్యాయులు, విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మంద పుల్లయ్య, ఉపాధ్యాయులు మొలుగూరి కరుణ, సీఆర్‌పీ నందిగామ రామారావు, సాంబాబు, ఆర్మ్‌స్ట్రాంగ్, మనోరమ, పోలంపల్లి వెంకటేశ్వర్లు. పగడాల ప్రభాకర్‌రెడ్డి, పగడాల బుచ్చిరెడ్డి, రామిని రామిరెడ్డి, పాల్గొన్నారు.

పశువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


పశు వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికఅరుణ్‌కుమార్

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడులో హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని మార్కెట్ చైర్మన్ రాధికఅరుణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పశు వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పశువుల మందులు పంపిణీ చేశారు. మార్కెట్ డైరెక్టర్లు కోటయ్య, నట్టే జానకిరాములు, కటకం వేణు, నేలపట్ల వెంకటేశ్వర్లు, మార్కెట్ కార్యదర్శి రఘుపతిరెడ్డి, పశువైద్యులు శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, జయసుధ, స్థానికులు నవీన్‌కుమార్, రవి, వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

బడులు ఇలా.. చదువుకునేదెలా

- శిథిలావస్థలో ప్రాథమిక పాఠశాలలు
- పైపెచ్చులూడుతున్న భవనాలు
- ఎప్పుడు కూలుతాయోనని ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆందోళన
- ఆరుబయటే పాఠాలు బోధన


మునగాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం

మునగాల : మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు శిథిలావస్థకు చేరాయి. పలు పాఠశాలల భవనాల పైకప్పు పెచ్చులూడిపడుతున్నాయి. దీంతో ఎప్పుడు మీద పడుతాయోనని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని భవనాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. మునగాల మండలంలో 27 ప్రాథమిక పాఠశాలలు, రెండు ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి. ఈ పాఠశాలల్లో 741 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మూడు, నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాలు కావడంతో ప్రస్తుతం శిథిలమయ్యాయి. కృష్ణానగర్, తిమ్మారెడ్డిగూడెం, కలకోవతో పాటు మండల కేంద్రంలోని పాఠశాలల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. మిగిలిన పాఠశాల భవనాలు కూడా శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలల్లో విద్యాబోధన చేయాలంటే ఉపాధ్యాయులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని విధులు నిర్వర్తించాల్సిన దుస్థితి నెలకొన్నది. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆరుబయటనే విద్యాబోధన చేస్తున్నారు. పాఠశాల భవనాలకు మరమ్మతులు చేయించాలని పలుమార్లు పలుమార్లు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు ప్రజాప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన పాఠశాలలను గుర్తించి మరమ్మతులు చేయించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీల చైర్మన్లు కోరుతున్నారు.


తిమ్మారెడ్డిగూడెంలో చెట్ల కింద విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుడు

నిధులు మంజూరు కాలేదు



మండలంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలకు మరమ్మతుల కోసం గతంలో ఇక్కడ పనిచేసిన ఎంఈఓ జిల్లా విద్యాశాఖకు నివేదిక పంపించారు. దీంతో అప్పుడు విద్యాశాఖ ఇంజనీర్ మండలంలోని పలు పాఠశాలలను పరిశీలించారు. మునగాల ప్రాథమిక పాఠశాలను పూర్తిగా తొలగించాలని ఏడాది క్రితం ఆదేశాలు అందాయి. మిగతా పాఠశాలలకు నిధులు మంజూరైన వెంటనే మరమ్మతులు చేపడతాం.

– పిడతల వెంకటేశ్వర్లు, ఎంఈఓ, మునగాల

ఆరుబయటనే పాఠాలు బోధిస్తున్నారు



మా పాఠశాలలో తరగతి గదుల్లో ఇప్పటికే పలుమార్లు పైకప్పు పెచ్చులు ఊడి పడ్డాయి. దీంతో ఆరుబయటనే విద్యాబోధన చేస్తున్నారు. రోజు బయపడుతూ పాఠశాలకు వస్తున్నాం. ఎపుడు ఏ ప్రమాదం జరుగుతందోనని భయంగా ఉంది.

– దైద మహాభీమ్, నాల్గవ తరగతి, తిమ్మారెడ్డిగూడెం

భయంగా ఉంది



మా బడి పాతబడి కూలేందుకు సిద్ధంగా ఉంది. దీంతో బడికి పోవాలంటేనే భయంగా ఉంది. గత ఏడాది బడిని కూలగొడతారని మా సార్లు చెప్పారు. కానీ నేటికీ కూలగొట్టలేదు. వెంటనే బడిని పూర్తిగా కూలగొట్టాలి. బడి శిథిలావస్థకు చేరడంతో ప్రస్తుతం మేము అందులో మేము విద్యనభ్యసించడం లేదు.

– టి.చక్రవర్తి, ఐదవ తరగతి విద్యార్థి, మునగాల

నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలు ఇవ్వాలి

- రాష్ట్ర ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ బాబు


నర్సరీలో మొక్కల నాణ్యతను పరిశీలిస్తున్న రాష్ట్ర ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ బాబు

మునగాల: రైతులకు నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలు ఇవ్వాలని రాష్ట్ర ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ బి.బాబు సూచించారు. బుధవారం మునగాల మండలంలోని మాధవరం శివారులో నిర్వహిస్తున్న ఆయిల్‌పామ్ నర్సరీని ఆయన పరిశీలించారు. మొలకలు ఎక్కడి నుంచి తెచ్చారని నిర్వాహకులను ఆయన అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకంలో తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి మాట్లాడారు. నాణ్యత లేని మొక్కలను గుర్తించి నర్సరీలోనే కాల్చివేయాలని కోరారు. మొక్కల పెంపకంలో అలసత్వం వహించకూడదని నిర్వాహకులను హెచ్చరించారు. రాష్ట్ర ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ వెంట జిల్లా ఉద్యాన అధికారి మహేష్, పతంజలి డీజీఎం బి.యాదగిరి, మేనేజర్ హరీష్, నర్సరీ ఆఫీసర్ స్రవంతి , పలువురు రైతులు ఉన్నారు.

విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు


బహుమతులు, ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

హుజూర్‌నగర్ : విద్యార్థులు అన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పురపాలక సంఘం విధి విధానాలు, రెవెన్యూ, పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ తదితర అంశాలపై ఉపన్యాస, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుంటుపల్లి శ్రీను, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.అశోక్, పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలి


మొక్క నాటుతున్న ఈఓ, అర్చకులు

హుజూర్‌నగర్ : మొక్కల పెంపకంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఈఓ గుజ్జుల కొండారెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం హుజూర్‌నగర్ శివారులోని ఫణిగిరి గుట్ట ఆలయ పరిసరాల్లో అర్చకులు, సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో అర్చకులు రంగబట్రాచార్యులు, భాస్కరాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, సిబ్బంది కృష్ణయ్య, జానకిరాములు, వీరబాబు పాల్గొన్నారు.

హోటళ్లు, రెస్టారెంట్లలో అధికారుల తనిఖీలు

- పాడైపోయిన ఆహార పదార్థాల గుర్తింపు
- నిర్వాహకులకు నోటీసులు జారీ


కోదాడలోని ఓ రెస్టారెంట్‌లో పాడైపోయిన పదార్థాలను పరిశీలిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

కోదాడ : పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్‌లలో బుధవారం ఉమ్మడి జిల్లా ఆహార భద్రతాధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాచిపోయిన పచ్చళ్లు, సరైన ఉష్ణోగ్రత లేని ఫ్రిజ్‌ల్లో చికెన్ నిల్వలు, జోరుగా నిషేధిత క్యాట్ ఫిష్ ముక్కలు, ఈగలు ముసిరిన చికెన్ లెగ్స్, పలుమార్లు వాడిన వంటనూనె, ఆహర పదార్థాలకు కలుపుతున్న హానికరమైన రంగులను అధికారులు గుర్తించారు. హుజూర్‌నగర్ రోడ్డులోని లహరి రెస్టారెంట్, మురళీకృష్ణ దాబాలో అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన ఆహర పదార్థులతో పాటు 14 వేల విలువైన చికెన్‌ను పడవేయించారు. రెస్టారెంట్, దాబా నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. పలు కిరాణ దుకాణాల్లో ఎలుకలు తిరుగుతున్నాయని, కొంత మంది ఎలాంటి లైసెన్స్ లేకుండా పచ్చళ్లు తయారు చేసి అమ్ముతున్నారని వీరిపై చర్యలు తీసుకుంటామని ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ జోనల్ ఫుడ్ కంట్రోలర్ వంకాయలపాటి జ్యోతిర్మయి తెలిపారు. నిషేధిత గుట్కాలను అమ్మే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆమె వెంట ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రభాకర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఔషధ వనం ఏర్పాటు అభినందనీయం


ఔషధ మొక్కలు నాటుతున్న కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ, యంగ్ ఎర్త్ లీడర్స్ సభ్యులు, హెచ్ఎం, విద్యార్థులు

హుజూర్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలలో ఔషధ వనం ఏర్పాటు చేయడం అభినందనీయమని హెచ్ఎం జయప్రద అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ, యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఔషధ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రిటైర్డు డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీయుద్దీన్ సూచనల మేరకు ఔషధ వనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా, మొక్కలు నాటేందుకు గూనలను టీచర్లు అందజేశారు. కార్యక్రమంలో మెంటర్ టీచర్ జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు శైలజ, సీజీఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్, సీజీఆర్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఫీల్డ్ కోఆర్డినేటర్ కత్తి కోటయ్య, స్కూల్ ఎర్త్ లీడర్స్, యంగ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు


అనంతగిరి : మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న సమాఖ్య సభ్యులు

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో బుధవారం గ్రామీణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏపీఎం రామలక్ష్మి మాట్లాడుతూ.. 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలలోపు బాలికలతో సంఘాలు ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులతో కూడా ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ సాంబయ్య, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

అనంతగిరి : మహిళలు ఉపాధి యూనిట్ల ఏర్పాటుతో ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం లక్ష్మి అన్నారు. బుధవారం అనంతగిరిలో మహిళా సమాఖ్య పరిధిలోని 22 గ్రామాల్లో మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన ఎస్‌హెచ్‌జీల ఏర్పాటులో భాగంగా ప్రతి ఇంటి నుంచి మహిళలను చేర్పించాలని చెప్పారు. వీఓఏలు, వీఓబీలు పాల్గొన్నారు.

బిహార్ వ్యక్తి మృతదేహానికి అంత్యక్రియలు


మృతదేహాన్ని ట్రాక్టర్‌లో తరలిస్తున్న కేఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది

హుజూర్‌నగర్ : మతి స్థిమితం లేని వ్యక్తి మృతి చెందగా బుధవారం హుజూర్‌నగర్‌కు చెందిన కేఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కస్తాల దిలీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. వివరాలు.. బిహార్‌కు చెందిన వ్యక్తి బతుకుదెరువు కోసం గతంలో మఠంపల్లికి వచ్చి పరిశ్రమలలో కూలీ పని చేసుకుని జీవిస్తున్నాడు. ఇటీవల మతిస్థిమితం కోల్పోయిన అతను మఠంపల్లి శివారులోని ఒక వెంచర్‌లో మృతి చెందాడు. పశువుల కాపరులు చూసి మఠంపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వెళ్లి చూడగా మృతదేహం కుళ్లిపోయే స్థితిలో ఉండడంతో శవానికి పోస్టుమార్టం చేయించి బంధువులకు అప్పగించారు. కుళ్లిపోయిన మృతదేహాన్ని బిహారుకు తరలించే పరిస్థితి లేక అతని బంధువులు కస్తాల దిలీకి ఫోన్ చేసి విషయం చెప్పారు. దీంతో ఆయన పోలీస్, మున్సిపల్ అధికారుల సహాయంతో ప్రభుత్వ హాస్పిటల్ నుంచి మృతదేహాన్ని ట్రాక్టర్‌లో తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో కస్తాల నరేందర్, గోపాల్‌దాస్ కిరణ్, మున్సిపాలిటీ సిబ్బంది శేఖర్, నరసింహారావు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ : పట్టణంలోని విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలు తొలగించనున్నందున గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ రాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్, రెడ్డి బజార్, తిలక్ నగర్, గాంధీ పార్క్, శ్రీనగర్ కాలనీ, పీర్ల కొట్టం, లింగగిరి రోడ్డు, ఎన్ఎస్పీ క్యాంప్, గోవిందపురం ఏరియాల్లో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

చట్టాలు వెనక్కి తీసుకునేవరకూ పోరాటం


హుజూర్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు


కోదాడలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు

హుజూర్‌నగర్ : దేశంలో కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునేవరకూ ఐక్య పోరాటం సాగించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీర్ మల్లికార్జున్ అన్నారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హుజూర్‌నగర్‌లో ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, బీఆర్ఎస్ కేవీ, తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు శీలం శ్రీను, బెల్లంకొండ గురవయ్య, మేళ్లచెరువు ముక్కంటి, జడ శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యల్లావుల రాములు, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య, బీఆర్ఎస్‌కేవీ నాయకుడు పి.ఉపేందర్, మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు ఉస్తెల సృజన, దేవరం మల్లీశ్వరి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, ప్రజా సంఘాలు, పార్టీల నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, టి.వెంకటచంద్ర, గుండు వెంకటేశ్వర్లు, పి.హుస్సేన్, వీరయ్య, వెంకన్న, వీరబాబు, రామరాజు, వై.సోమయ్య, ఎస్‌కే సైదా, తిరుపయ్య, జానయ్య, సైదులు, మురళి, వీరమల్లు, యోన, త్రివేణి, అజయ్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌టీయూసీ ఆధ్వర్యంలో..

సార్వత్రిక సమ్మెలో భాగంగా పట్టణంలో టీఎస్‌టీయూసీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, మండవ వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, జి.వెంకన్న, కె.రామయ్య, టి.రాములు, స్వరూప, సుకన్య, పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకుంటాం

కోదాడ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులతో కలిసి అడ్డుకుంటామని పలువురు నాయకులు అన్నారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కోదాడలో ఐక్యకార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముల్కలపల్లి రాములు, ఏఐకేఎస్ రాష్ట్ర కార్యదర్శి వక్కంతుల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు ఎస్‌కె.నయీం, రాయపూడి చిన్ని, లతీఫ్, ముత్యాలు, కాసర్ల శ్రీనివాస్, పోతురాజు సత్యనారాయణ, రామారావు, జానీ, కొండలు, ఉదయగిరి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండలంలో బుధవారం చేపట్టిన సమ్మె విజయవంతమైంది. నడిగూడెంలో నాయకులు.. కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, నాయకులు కాసాని కిషోర్, నాగరాజు, పల్లపు తిరుమలి, చిక్కుల ఉపేందర్, మస్తాన్, మల్లెపు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : మండలంలో సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. సీతరాంపురంలో ఎఫ్‌సీఐ గోదాముల వద్ద కార్మికులు సీపీఎం ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జెల్లా నరసింహారావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నారసాని వెంకటేశ్వర్లు, రైతు సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి లింగయ్య, పిల్లి వీరమల్లు, గట్టు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

మునగాల : మండల కేంద్రంలో బుధవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. వ్యాపార సంస్థలు, పాఠశాలలు, బ్యాంకులు, మిల్లులు మూతపడ్డాయి. ఈ సందర్భంగా సీఐటీయూ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాలు, కార్మికులు, అఖిలపక్షం నాయకులు భారీ ప్రదర్శన నిర్వహించారు. గణపవరం క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన సభలో సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకొని 29 కార్మిక చట్టాలను అమలుజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, కాంగ్రెస్ నియోజక వర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి, సీపీఐ నాయకుడు చిల్లంచర్ల ప్రభాకర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, ఏఐటీయూసీ నాయకుడు రాఘవరెడ్డి, ఐఎన్‌టీయూసీ నాయకుడు అబ్బాస్, నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, డి.స్టాలిన్‌రెడ్డి, షేక్ సైదా, అనంతు మైసయ్య, షేక్ దస్తగిరి, నాగరాజు, వాణి తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మేళ్లచెరువులో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను ఎత్తివేయాలని కోరారు. కార్యక్రమంలో సాధు వెంకన్న, భావన ఆదినారాయణ, బాలాజీ, శ్రీను, శ్రీలత, కుమారి, ఉప్పలమ్మ, సైదులు, కిరణ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీలు, ఆశా వలంటీర్లు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు సయ్యద్ రన్‌మియా, మాలోతు బాలునాయక్, సైదా, రవి, అంజయ్య, వీరస్వామి, గురువారెడ్డి, లింగమ్మ, మంజుల, లీలాబాయి, సంతోషి, వినోదా, ఝాన్సీ, ఫాతిమ, శాంతకుమారి, లచ్చిరాం, నాగుల్‌మీరా, శంకర్, కృష్ణయ్య, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం నేరేడుచర్లలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సమ్మెకు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్(మాస్‌లైన్) తదితర పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నేతలు కొణతం చిన వెంకట్‌రెడ్డి, నీలా రామ్మూర్తి, దూళిపాల ధనుంజయనాయుడు, వాస పల్లయ్య మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి పాత కార్మిక చట్టాలనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు కోదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, తాళ్ల సురేష్‌రెడ్డి, బచ్చలకూరి ప్రకాష్, బెల్లంకొండ విజయలక్ష్మి, నర్సింహారావు, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, పారేపల్లి సత్యనారాయణ, కట్టా రామారావు, హుస్సేన్, మర్రి నాగేశ్వర్‌రావు, రుద్రమ్మ, సింహాద్రి, లక్ష్మి, తులసి, యశోధ తదితరులు ఉన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాడుతాం

గరిడేపల్లి : కార్మికుల హక్కుల పరిరక్షణకు కార్మిక సంఘాలన్నీ సంఘటితమై పోరాటం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు పోకల వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ అన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో అన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, తిరగమళ్ల కిరణ్, కట్టా అశోక్, సీపీఐ కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం, సుధాకర్, యానాల సోమయ్య, భిక్షం, మట్టయ్య, సుశీల, మండవ సైదులు, శ్రీను, బెజ్జం రమేష్, పంగ సైదులు, నాగయ్య, వెంకన్న, మస్తాన్, శ్రీను, మీరా, గణేష్, నరసింహారావు, హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

మోతె : ఎన్‌డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు అన్నారు. దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా బుధవారం మోతె మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు కాంపాటి శ్రీను, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవింద్ర, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగు మధు, సీపీఎం మండల కార్యదర్శి గోపాల్‌రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మునగాలలో సమ్మెలో పాల్గొన్న కార్మికులు


నేరేడుచర్లలో ..


మఠంపల్లిలో..


గరిడేపల్లిలో..


నడిగూడెంలో..